క్లుప్తంగా

నేడు హుండీ లెక్కింపు

బచ్చన్నపేట: కొడవటూర్ గ్రామంలోని స్వయంభూ శ్రీ సిద్దేశ్వరాలయ హుండీ నేడు (గురువారం) లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి చిందం వంశీ తెలిపారు. బుధవారం ఆలయ ఆవరణలో ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి హుండీని లెక్కిస్తామని, ఆలయంలో బ్రహ్మోత్సవాల తర్వాత హుండీని లెక్కిస్తున్నామని తెలిపారు. ఈ లెక్కింపునకు జిల్లా దేవాదాయ శాఖ అధికారులు పర్యవేక్షకులుగా హాజరవుతారని చెప్పారు. అధికారులు, నాయకులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు. ఆలయ ప్రధాన పూజారి ఓం నమఃశివాయ, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు, క్రాంతి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఉగాది పచ్చడి పంపిణీ



జనగామ: విధి నిర్వహణలో కుటుంబానికి దూరంగా ఉంటూ ఉగాది పండగ రోజు సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప బుధవారం పచ్చడి అందించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది, అగ్నిమాపక శాఖ, మున్సిపల్ వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, మెడికల్, రైల్వే, ఆర్టీసీ సిబ్బందిని కలిసి తీర్థ, ప్రసాదాలు అందించినట్లు ఆయన చెప్పారు.

ఆర్థికసాయం



రఘునాథపల్లి: మండలంలోని పొట్టిగుట్టటి తండాకు చెందిన గుగులోత్ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు చేయూత అందించారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.35 వేల ఆర్థిక సాయం అందజేసి ఔదార్యం చాటారు. సర్పంచ్ బానోతు జేతురాం, ఉప సర్పంచ్ గుగులోత్ మోతీలాల్, ఆంగోత్ రమేష్, హుసెన్, గణేష్, తిరుపతి, గాంధీ, భద్రు, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

చైర్మన్ పుట్టిన రోజు వేడుకలు



చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట ఆలయ ప్రాంగణంలో బుధవారం ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాజయ్య సమక్షంలో అర్చకుల వేదమంత్రాల నడుమ చైర్మన్ కేక్ కట్ చేశారు.

జాతీయ పురస్కారం అందుకున్న ధర్మప్రకాష్

ధర్మసాగర్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కేబీ ధర్మప్రకాష్ ఉగాది జాతీయ పురస్కారాన్ని అందుకున్నాడు. ఈ మేరకు ఎన్జీటస్ నెట్‌వర్క్ సౌజన్యంతో విశ్వశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఉగాది జాతీయ పురస్కారాలు అందజేశారు. సమావేశంలో కళాప్రపూర్ణ డాక్టర్ బిక్కి కృష్ణ, పాఠశాల విద్యా డిప్యూటీ డైరెక్టర్ గురుమూర్తి చేతుల మీదుగా బుధవారం ధర్మప్రకాష్ జాతీయ పురస్కారం అందుకున్నాడు.

రేపు మండల సభ

రఘునాథపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 24న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ హషిం బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షతన జరిగే మండల సభకు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



పాలకుర్తి: తండ్రికి కూతురు తలకొరివి పెట్టింది. ఈ సంఘటన బుధవారం మండలంలోని తిరుమలగిరిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గదరి స్వామి (45) గుండె పోటుతో మృతి చెందాడు. కాగా, మృతుడి కుమార్తె తండ్రికి తలకొరివి పెట్టింది.

జనగామ: కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న డాక్టర్ భిక్షపతి



జనగామ: శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో భక్తులు



బచ్చన్నపేట: పంచాంగ శ్రవణాన్ని వింటున్న సర్పంచ్, గ్రామస్తులు



జనగామ: జీఎంఆర్ కాలనీలో..



ఘనంగా ఉగాది వేడుకలు

జనగామ: శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. షడ్రుచులతో ఉగాది పచ్చడిని తయారుచేసి ఇంటిల్లి పాది ఆస్వాదించి పండుగను జరుపుకున్నారు. పట్టణంతో పాటు పలు గ్రామాల్లో వేదపండితులు ఆలయాలు, గ్రామ కూడలిలో పంచాగ శ్రవణం చేశారు. రాశుల ప్రకారం పేర్లపై నూతన సంవత్సరంలో ఎలా ఉంటుందో అని ప్రజలు అడిగి తెలుసుకున్నారు.

కవులు, గాయకుల సమ్మేళనం..

పట్టణంలోని గణేష్‌వాడలో కవులు, కళాకారుల ఐక్యవేదిక సౌజన్యంతో పలు కళా, సాహితీ సంస్థలు సంయుక్తంగా ఉగాది పర్వదినం, ప్రపంచ కవితా దినోత్సవం పురస్కరించుకొని కవి, గాయక సమ్మేళనం ప్రజలను అలరించింది. బమ్మెర పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, ప్రజా వైద్యులు కల్నల్ మాచర్ల భిక్షపతి, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య, విశ్వంభర సాహిత్య సంస్థ వ్యవస్థాపకులు రేణుకుంట్ల మురళి, బహుజన సాహిత్య, సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు నక్క సురేష్, తెలంగాణ సాహితి జిల్లా కన్వీనర్ సాంబరాజు యాదగిరి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పల్లె పాటలు, సందేశాత్మకమైన గేయాలు, మాటలను వినిపించారు. కార్యక్రమంలో కళాకారులు జి.కృష్ణ, అయిల సోమనర్సింహాచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్, గజవెల్లి ప్రతాప్, చిలుమోజు సాయికిరణ్ పాల్గొన్నారు.

వాడవాడలా పంచాంగ శ్రవణం..

జనగామ పట్టణంలో వాడవాడలా వేదపండితులు పంచాంగ శ్రవణం చేశారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, అయిత శ్రీనివాస్, పుల్లూరి శ్రీనివాస్, బెలిదే శ్రీధర్, యాంసాని శ్రీనివాస్, నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్, కాసం సురేష్, బుద్ధ రమేష్, మారం శ్రీనివాస్, బాలచారి, సముద్రాల హనుమంతరావు, కందుకూరి నాగరాజు, వీరలింగం, ద్వారకాబజాజ్, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండలకేంద్రంలోని శ్రీ మహదేవ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్లి ఉపేందర్ ఆధ్వర్యంలో వేద పండితులు, ఇబ్రహీంపూర్ శివాలయంలో సర్పంచ్ దొరగొల్ల అయిలమ్మ ఆధ్వర్యంలో వేద పండితులు నాగభూషణం పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో దొరగొల్ల యాదగిరి, కాసర్ల లక్ష్మయ్య, కొండ అశోక్, పయ్యావుల కిష్టయ్య, బర్ల బాలరాజు, గన్నోజు మధు, ఉప్పోజు పోతులూరి, పబ్బ రమేష్, దొరగొల్ల గట్టయ్య, యాదగిరి, భిక్షయ్య పాల్గొన్నారు.

నర్మెట: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. వేకువజామున లేచి గుమ్మాలకు మామిడి తోరణాలను కట్టి కొత్తకుండలో షడ్రుచుల పచ్చడిని తయారు చేసుకొని భక్ష్యాలను చేసి సకుటుంబ సమేతంగా కూర్చొని భోజనం చేశారు. దేవతలకు నైవేద్యాలను సమర్పించి పిల్లా పాపలను చల్లంగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: తెలుగు నూతన సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సరం సందర్భంగా డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని దేవాలయాల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమాల్లో పాల్గొని తమ రాశి ఫలాలు, కాలం ఎలా ఉంటుంది తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

బచ్చన్నపేట: శోభకృత్ నామ ఉగాది పండుగను మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని స్వయంభూ శ్రీ సిద్దేశ్వరాలయంతో పాటు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ ఉగాది పచ్చడిని తయారు చేసుకొని, నూతన వస్త్రాలను ధరించి సకుటుంబ సమేతంగా వేడుకలను చేసుకున్నారు. సాయంత్రం దేవాలయాకు వెళ్లి వేదపండితుల పంచాంగ శ్రవణాన్ని గ్రామస్తులు విన్నారు.



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో పంచాంగ శ్రవణం చేస్తున్న వేదపండితులు



చిల్పూరు: సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద పూజ చేస్తున్న సర్పంచ్ రవీందర్

జఫర్‌గఢ్: ఉగాది పండుగను మండల వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రం హనుమాన్ దేవాలయంలో గ్రామ పెద్దలు, వ్యాపారులు, గ్రామస్తుల సమక్షంలో శివాలయం అర్చకులు శేషశర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈసందర్భంగా రాశి ఫలాలతో పాటు వ్యవసాయ సాగు, వర్షాలు తదితర విషయాలను పంచాంగం ద్వారా ప్రజలకు వివరించారు. గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలు దేవాలయాల్లో ఉగాది పంచాంగ శ్రవణం చేశారు.

కొడకండ్ల: తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకొన్నారు. ఉదయమే తలంటు స్నానాలు ఆచరించి పూజలు నిర్వహించి ఉగాది పచ్చడిని సేవించారు. కొడకండ్ల, రామవరం, లక్ష్మక్కపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో సాయంత్రం వేళలో అర్చకులు, పూజారులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు రాశి ఫలాలు తెలుసుకొన్నారు.

లింగాలఘణపురం: మండల కేంద్రంలో ఉగాది పర్వదినం సందర్భంగా శివాలయం వద్ద వేదపండితులు ఉమామహేశ్వరశర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. సర్పంచ్ విజయ్‌మనోహర్, ఎంపీటీసీ బిక్షపతి, గ్రామ పెద్దలు వేణుగోపాల్, రాజు, చంద్రయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్‌లో..



తరిగొప్పుల: నర్సాపూర్‌లో ..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయంలో బ్రాహ్మణులు ఉప్పల రమేష్‌శర్మ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని శ్రీ శోభకృత్ నామ సంవత్సర పంచాంగ శ్రవణం చేశారు. సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఉపసర్పంచ్ దశరథ, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, రైతు బంధు మండల కన్వీనర్ నర్సింహారెడ్డి, పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ తీగల సత్తయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క-సారలమ్మలకు ఉగాది పచ్చడి సమర్పణ

చిల్పూరు: లింగంపల్లిలో బుధవారం ఉగాది సందర్భంగా సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలోని గద్దెల వద్ద ఉగాది పచ్చడిని సర్పంచ్ ఏదునూరి రవీందర్-రమాదేవి దంపతులతో పాటు జాతర చైర్మన్ మోతె శ్రీనివాస్ సమర్పించారు. ఉదయం బొడ్రాయి వద్ద పూజలు చేసి డప్పుచప్పుళ్లతో జాతర ప్రాంగణానికి చేరుకున్నారు. ఉప సర్పంచ్ కంకటి రాజన్న, బాలరాజు, రచ్చ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరులో..

మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప దేవునికి పచ్చడి సమర్పించారు. మహిళలు బిందెలతో నీరు, పచ్చడి తీసుకెళ్లారు. దోకి శ్రీనివాస్, జాతరగొండ రమేష్, బోడపట్ల అనీల్, వడి కుమార్, బోడ రాజు, రాజకొంరయ్య, వెంకట్ పాల్గొన్నారు.

పల్లగుట్టలో..

పల్లగుట్టలో బీరప్పకు బోనాలు, ఉగాది పచ్చడి సమర్పించారు. ఉప సర్పంచ్ బత్తిని శ్రీను, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, కుంచాల సంపత్‌రాజు, రాజిరెడ్డి, మల్లేషం, రాజేష్, కుమార్, సాయి, రాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల: లక్ష్మక్కపల్లి ఆలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: శ్రీతిరుమలనాథ స్వామి దేవస్థానంలో..



దేవరుప్పలలో..



లింగాలఘణపురం మండల కేంద్రంలోని శివాలయం వద్ద..

'బీజేపీకి గుణపాఠం తప్పదు'



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీల వర్గీకరణ విషయంలో దగా చేసిన బీజేపీకి రానున్న రోజుల్లో మాదిగల చేతిలో గుణపాఠం తప్పదని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్ అన్నారు. ఎస్సీల వర్గీకరణ సాధనయే లక్ష్యంగా చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర బుధవారం డివిజన్ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు యాత్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు గత 28 ఏళ్లుగా మద్దతు తెలిపి దేశంలో అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ తొమ్మిది ఏళ్లుగా దేశంలో అధికారంలోకి ఉండి కూడా ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. గతంలో మాదిగలను మోసం చేసిన పార్టీలు కాలగర్భంలో కలిసిపోయాయని, రానున్న రోజుల్లో బీజేపీకి అదేగతి పడుతుందన్నారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీపై యుద్ధానికి మాదిగలంతా సిద్ధం కావాలని, ఏప్రిల్ 4న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు బొడ్డు దయాకర్, కొయ్యడ మల్లేష్, పుల్లూరు కరుణాకర్, ముక్కెర ముఖేష్, చైతన్య, సురేష్, పైస రాజశేఖర్, ఇనుముల నర్సయ్య, చాడ ఏలియా, గాదె శ్రీధర్ పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభం

జనగామ: జనగామ పట్టణంలోని పాతబీటు బజారులో 70వ ఏట శ్రీరామ నవమి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవ కార్యక్రమం బుధవారం వైభవోపేతంగా ప్రారంభమైంది. శ్రీశోభకృత్ నామ ఉగాది పండుగను పురస్కరించుకుని మొదటిరోజు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపుగా సీతా, రామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను మంటపం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం విగ్నేశ్వర, అఖండ దీపారాధన, కలశారాధన, హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, చాంబర్ అధ్యక్ష, గౌరవ అధ్యక్షుడు పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, పారాబాయిల్డ్ జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు పజ్జూరి జయహరి, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు అరుగుల శ్రీనివాస్, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాలనవీన్‌గుప్తా, అవోపా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్, కమిటీ చైర్మన్ పోకల వేణు నందకిషోర్ బజాజ్, సోమ హనుమంతరావు, ద్వారకదాస్ బజాజ్, బచ్చు రమేష్, రామిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ: ధ్వజారోహణ పూజలో మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రతినిధులు

ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్‌లో నేటి నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు శ్రీసీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సీతారాముల కల్యాణ పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం గ్రామ సమీపంలోని వలాద్రి చెరువు వద్ద ఈనెల 30న నిర్వహించే కల్యాణ స్థలంలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన తీగల రమేష్ ఆధ్వర్యంలో ఆలయ సెట్టింగ్ నిర్మించారు. సర్పంచ్ కొంగరి రవి, ఉప సర్పంచ్ బబ్బుల వంశి, ఎంపీటీసీ మునిపల్లి సుధాకర్, ఏడవెల్లి మాధవరెడ్డి, బబ్బుల శంకరయ్య, బోగి రాజయ్య, పోలేపల్లి వెంకట్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, వరప్రసాద్ ఉన్నారు.



చిల్పూరు: ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో భక్తులు

హనుమాన్ మాలధారులకు భిక్ష

రఘునాథపల్లి: జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్ బుధవారం మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో హనుమాన్ మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలదారులు విజయ్‌ను సన్మానించారు. హనుమాన్ భక్తులు సతీష్, సాయికుమార్, సందీప్, ప్రశాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ మాలధారులకు భిక్ష ఏర్పాటు చేస్తున్న మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్

నివాళి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని కొత్తపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోవిందు రాజయ్య తండ్రి, కొత్తపల్లి మాజీ సర్పంచ్ గోవిందు ఎల్లయ్య మృతిచెందాడు. కాగా, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, కొత్తపల్లి సర్పంచ్ గోవిందు ఆనందం తదితరులు బుధవారం కొత్తపల్లికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. నాయకులు నలిమెల ఏలియా, మారపాక యాదగిరి, జోగు రాంచంద్రు, చాడ వెంకటస్వామి, మెరుగు రాజయ్య, కోటి, ఐలయ్య, చిరంజీవి తోపాటు తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వాచర్లకు చీరలు



జఫర్‌గఢ్: తిమ్మంపేటలో ఉగాది పండుగ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ వాచర్లకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మొక్కల సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తున్న 8 మంది వాచర్లకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

తప్పిపోయిన వృద్ధుడి అప్పగింత

జనగామ రూరల్: పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీలో బుధవారం పులి శంకరయ్య అనే వృద్ధుడు తప్పిపోయి వచ్చి స్పృహ తప్పి పడిపోయాడు. కాగా, స్థానికుడు మిద్దెపాక భాస్కర్ వృద్ధుడిని గమనించి తన ఇంటికి తీసుకెళ్లి నిమ్మరసం తాగించాడు. స్పృహలోనుంచి రాగానే భోజనం పెట్టి వృద్ధుడి వివరాలు అడిగి తెలుసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లికి చెందిన వాడినని తెలుపడంతో అతడిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు. పోలీసుల ఆధ్వర్యంలో శంకరయ్య మనుమడికి సమాచారం ఇచ్చి పిలిపించి అప్పగించినట్లు భాస్కర్, అడ్వకేట్ జంజాల అభిషేక్ జ్యోషి, కొమ్మగల్ల రమేష్ తెలిపారు.



వృద్ధుడిని మనుమడికి అప్పగిస్తున్న పోలీసులు

మొక్క బహూకరణ



జనగామ రూరల్: పెంబర్తి బర్త్ డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పెంబర్తికి చెందిన ఎండీ మునీర్ జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా రాజు ఆధ్వర్యంలో మునీర్‌ను ఎంపీటీసీ రవి శాలువాతో సన్మానించి మొక్కను బహుమతిగా అందజేశారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని అన్నారు. గ్రామస్తులు, భిక్షపతి, ఐలమల్లయ్య, బాలనర్సయ్య, జహీర్, రజాక్, చంద్రకాంత్, ఖలీల్, శ్రీను, మల్లేష్, ప్రవీణ్, నాగరాజు, కరుణాకర్ పాల్గొన్నారు.